క్లుప్తంగా

ఆదిత్యుని సన్నిధిలో ట్రైనీ ఐఏఎస్ అధికారి



పవన్ దత్తాను ఆశీర్వదిస్తున్న అర్చకులు

అరసవల్లి: ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణ స్వామిని ట్రైనీ ఐఏఎస్ అధికారి పవన్ దత్తా శుక్రవారం దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ సంప్రదాయం ప్రకారం గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు.కార్యక్రమంలో అర్చకులు ఇప్పిలి మాధవ్‌శర్మ, సాందీప్ శర్మ పాల్గొన్నారు.

రాజేష్‌కు సన్మానం



రాజేష్‌కు సన్మానిస్తున్న వర్సిటీ అధికారులు

శ్రీకాకుళం (పీఎస్‌కాలనీ): విజయనగరంలోని జేఎన్‌టీయూ జీవీ సిండికేట్ మెంబర్‌గా నియమితులైన డాక్టర్ బుడుమూరు రాజేష్‌ను శుక్రవారం విజయనగరంలో సన్మానించారు. వర్సిటీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన విశ్వ విద్యాలయం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వైస్‌చాన్స్‌లర్ వెంకటసుబ్బయ్య, రిజిస్ట్రార్ జయ, సుమ తదితరులు పాల్గొన్నారు.

మందపల్లికి సత్కారం



రామకృష్ణారావును సత్కరిస్తున్న నాయకులు

శ్రీకాకుళం: స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా జిల్లాలో వారం రోజులపాటు జాతీయ యువజన వారోత్సవాలు నిర్వహించిన శారద రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు మందపల్లి రామకృష్ణారావుకు జిల్లా కేంద్రంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీ రామ్మోహన్ నాయుడు, వైఎస్సార్ సీపీ యువనేత ధర్మాన రామ్‌మనోహర్‌నాయుడు, మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

వప్పంగి విద్యార్థుల ప్రతిభ



బహుమతి అందుకుంటున్న హేమలత

శ్రీకాకుళం కల్చరల్: స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని అలుదులో నిర్వహించిన టాలెంట్ టెస్టు, వ్యాసరచన పోటీలలో వప్పంగి జెడ్పీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఏ.యోగేంద్ర, ఎస్.హేమలత బహుమతులు సాధించారు. వీరిని హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు శుక్రవారం అభినందించారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ఎచ్చెర్ల క్యాంపస్: తోటపాలెం పంచాయతీ అఖింఖాన్‌పేట సమీపంలోని తోటల్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఎచ్చెర్ల ఎస్సై వి.సత్యనారాయణ ఆధ్వర్యంలోని సిబ్బంది శుక్రవారం దాడి చేశారు. ఈ సందర్భంగా 3,560 రూపాయలను స్వాధీనం చేసుకొని నలుగురిపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు చెప్పారు.

చివరి దశకు 'మేలు కొలుపు'



ఎచ్చెర్లలో మేలు కొలుపు నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: గ్రామాల్లో ధనుర్మాసం సందర్భంగా ఉత్సాహంగా మేలు కొలుపు సాగుతుంది. ఈ సందడి భోగి పండగతో ముగియనుంది. చివరి దశకు చేరటంతో గ్రామాల్లో ఉత్సాహంగా మేలు కొలుపు నిర్వహిస్తారు. ఆలయాల్లో సైతం ప్రత్యేక పూజలు సాగుతున్నాయి. ఆలయాల కమిటీ సభ్యులు మేలు కొలుపు నిర్వహిస్తున్నారు.

చెల్లయ్యమ్మ అగ్రహారంలో నగర సంకీర్తన

ఎచ్చెర్ల: లావేరు మండలం మురపాక పంచాయతీ చెల్లయ్యమ్మ అగ్రహారం (కొత్తపేట) గ్రామంలో హరేరామ, హరేకృష్ణ నగర సంకీర్తన, మేలుకోలుపు కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. భక్తులు సంకీర్తనలు ఆలపించారు.

ఆదర్శప్రాయుడు వివేకానంద



శ్రీకాకుళం న్యూకాలనీ: సూర్యమహల్ జంక్షన్‌లో వివేకానంద విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న జేసీ ఎం.నవీన్



శ్రీకాకుళం కల్చరల్: గాంధీ మందిరంలో వివేకానందుడికి నివాళి



ఎచ్చెర్ల: లావేరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో వివేకానందుని విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



శ్రీకాకుళం కల్చరల్: రామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ర్యాలీ

నేటితరం యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. వివేకానంద జయంతి సందర్భంగా ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో విద్యా సంస్థలు, యువజన సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు నిర్వహించారు. వివేకానంద గొప్పతనాన్ని వివరిస్తూ ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

\- సాక్షి నెట్‌వర్క్



ఎచ్చెర్ల: ధర్మవరం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో వివేకానందుని విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరం గ్రంథాలయంలో వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పాఠకులు



ఎచ్చెర్ల: ధర్మవరంలో కబడ్డీ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేస్తున్న సర్పంచ్ కన్నబాబు తదితరులు



రణస్థలం: ఎంపీపీ కార్యాలయంలో వివేకానంద చిత్రపటానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి సాయికుమార్



శ్రీకాకుళం పీఎన్‌కాలనీ: ఆదిత్యా వాకర్స్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి



శ్రీకాకుళం కల్చరల్: ర్యాలీలో జేసీ నవీన్, వప్పంగి విద్యార్థులు

ఘనంగా సంక్రాంతి సంబరాలు



శ్రీకాకుళంన్యూకాలనీ: బ్యాంకర్స్ కాలనీలోని విశాఖ స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు

ఎచ్చెర్ల క్యాంపస్: చిలకపాలెంలోని శ్రీశివానీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో శుక్రవారం ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామాలను తలపించే సెట్లు వేశారు. తప్పెటగుళ్లు, డప్పు వాయిద్యాలు, ముగ్గులు పోటీలు నిర్వహించి పండగ వాతావరణం సృష్టించారు.

శ్రీకాకుళం న్యూకాలనీ: నగరంలోని బ్యాంకర్స్‌కాలనీలో ఉన్న విశాఖ స్కూల్‌లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పాఠశాల చైర్మన్ డాక్టర్ కె.మధుసూదన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో హెచ్‌ఎం పి.రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం పాతబస్టాండ్: జిల్లా ఖజానా శాఖలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. మహిళలకు ముగ్గులు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ఖజానా ఉప సంచాలకులు సీహెచ్.రవికుమార్, ఏటీలో ఎ.తవిటన్న, పి.గోగరాజు, ఎస్టీఓలు ఎం.తులసిరావు, ఎం.భాగ్యలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ బి.శ్రీనివాసరావు, ఎం.సాయి, కె.వరప్రసాద్, ఎం.డేవిడ్, పి.సింహాద్రి రాజు పాల్గొన్నారు.



ఎచ్చెర్ల క్యాంపస్: తప్పెటగుళ్ల ప్రదర్శన



ఎచ్చెర్ల క్యాంపస్: సంక్రాంతి పూజల్లో విద్యార్థులు

మంచినీటి సమస్యకు చెక్



కుళాయిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- వాటర్‌హెడ్ ట్యాంక్, కుళాయిలను ప్రారంభించిన ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: పాతర్లపల్లి పంచాయతీ ప్రజల ప్రజలకు మంచినీటి కష్టాలు పూర్తిగా తొలగిపోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. పాతర్లపల్లి పంచాయతీలోని సూరంపేట, పాతర్లపల్లి, వెంకటేశ్వర కాలనీలో కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రం న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సామాజిక కార్పొరేట్ బాధ్యతలో భాగంగా మూడు చోట్ల రూ. 1.18 కోట్లతో నిర్మించిన వాటర్ హెడ్ ట్యాంక్‌లను, ప్రభుత్వం ద్వారా జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా మూడు గ్రామాలకు రూ. 1.02 కోట్లు వ్యయంతో ఏర్పాటు చేసిన ఇంటింటికీ కుళాయిలను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఇంటింటికీ శుద్ధ జలం అందించడం సంతోషంగా ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా ఎచ్చెర్ల నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేశామన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో కనీసం చేతి పంపుల ద్వారా కూడా ప్రజల దాహార్తి తీర్చిన దాఖలాలు లేవని విమర్శించారు. కార్యక్రమంలో అణువిద్యుత్ చీఫ్ ఇంజినీర్లు పి.బంగారయ్య శెట్టి, ప్రసాద్, ఇంజినీర్లు బి.రవికుమార్, రవితేజ, చిన్ని, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సూర్యనారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, పార్టీ మండల అధ్యక్షుడు మహంతి పెదరామినాయుడు, పాతర్లపల్లి సర్పంచ్ గొర్లె రాధాకృష్ణ, నాయకులు మహంతయ్య, లోలుగు కృష్ణ, ముఠామేస్త్రి, గొర్లె లక్ష్మణరావు, పిన్నింటి శ్రీచరణ్, గొర్లె మంగమ్మగారి రమణ, గొర్లె సన్యాసిరావు, లంక హరీష్, లంక సంతోష్, లుట్టయ్యగారి అప్పలనాయుడు ఉన్నారు.

రహదారి నిబంధనలు పాటించాలి



ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ: వాహనచోదకులు విధిగా రహదారి నిబంధనలు పాటించాలని వక్తలు పిలుపునిచ్చారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా శ్రీకాకుళం నగరంలో సెట్‌శ్రీ, నెహ్రూ యువకేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. చైతన్య సహకార కళాశాల వద్ద విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎం.హరికృష్ణ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెట్ వంటివి లేకుండా వాహనాలు నడపరాదని సూచించారు. అతివేగం ప్రమాదానికి కారణమన్నారు. కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి ఎస్.నారాయణరావు, సెట్‌శ్రీ సీఈవో బి.వి.ప్రసాదరావు, ఎన్‌వైకె యూత్ ఆఫీసర్ కె.వెంకట్ ఉజ్వల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

- ఎస్పీ జి.ఆర్.రాధిక



పోలీసుల ఫిట్‌నెస్ పరిశీలిస్తున్న ఎస్పీ జి.ఆర్.రాధిక

ఎచ్చెర్ల క్యాంపస్: పోలీసులు, కుటుంబ సభ్యులు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక అన్నారు. ఎచ్చెర్ల ఆర్మ్‌డు రిజర్వు మైదానంలో శుక్రవారం పోలీసులకు ప్రత్యేక పేరేడ్ నిర్వహించారు. పోలీసు సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరించిన అనంతరం వారి వ్యక్తిగత నైపుణ్య ప్రదర్శన, ఫిట్‌నెస్‌లు పరిశీలించారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేలా ప్రతి రోజూ దేహదారుఢ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని, కుటుంబ సభ్యులకు సైతం వ్యాయామంపై అవగాహన కల్పించాలన్నారు. వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు విఠలేశ్వర్, తిప్పేస్వామి, డీఎస్పీలు కేఎస్ రావు, సీహెచ్ ప్రసాద్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి పక్కా ప్రణాళిక



మాట్లాడుతున్న సాయికుమార్

రణస్థలం: గ్రామాలు అభివృద్ధి బాటలో నడిచేందుకు పక్కా ప్రణాళిక ఉండాలని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి పిన్నింటి సాయికుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 2024–25 గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. అలాగే పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల్లో మౌలిక సదుపాయాల రూపకల్పన, ముందస్తు పనుల గుర్తింపు, తదుపరి ఆన్‌లైన్ చేయడం పక్కాగా ఉండాలని తెలిపారు. పనులు గుర్తింపుతోపాటు వాటి అంచనా విలువలు నిర్ధారించాలన్నారు. మండల అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఖర్చుల సద్వినియోగంపై ప్రతీ ఒక్క ప్రజా ప్రతినిధికి అవగాహన ఉంటే అభివృద్ధి పనులు చక్కగా చేసుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాం, ఎంపీడీవో ఆర్.వి.రమణమూర్తి, ఏవో ధనుంజయరావు, మండలపార్టీ అధ్యక్షుడు మహంతి పెద రామినాయుడు ఉన్నారు.

నియోజకవర్గ పోటీలకు ఎంపిక



గెలుపొందిన గెడ్డకంచరాం, దేవరవలస యువత

జి.సిగడాం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ఆడుదాం.. ఆంధ్రా' క్రీడా పోటీల్లో ఖోఖో బాలికల విభాగంలో గెడ్డకంచరాం, బాలురు విభాగంలో (దేవరవలస) క్రీడాకారులు ప్రథమస్థానంలో నిలిచారు. వీరు నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంపీడీవో కె.నిశ్చల, ఎంఎస్‌ఓ కొంచాడ బెనర్జీ శుక్రవారం తెలిపారు.

కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఎస్.రాజారమేష్, పైల జయరాం, స్వాతి, సురేష్, వెంకటన్నాయుడు, హైమావతి, కూనిబిల్లి కోటేశ్వరరావు, పప్పల శ్రీనివాసరావు,గార వైదేహి, పతివాడ భవాని ఉన్నారు.

ఎన్నికల్లో విజయమే లక్ష్యం

- ఎచ్చెర్ల ఎంపీపీ చిరంజీవి



మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి తెలిపారు. కుశాలపురం బైపాస్ కూడలి వద్ద ఉన్న వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే అభ్యర్థిని పార్టీ అధిష్టానం నిర్ణయిస్తోందన్నారు. కొందరు పార్టీకి నష్టం జరిగేలా వాఖ్యలు చేస్తున్నారని, అది మంచి పద్ధతి కాదన్నారు. ఎన్నికల్లో పార్టీ నిలబెట్టిన అభ్యర్థిని గెలిపించి సత్తాచాటేలా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఎచ్చెర్ల మండలంలో పార్టీ నాయకులందరూ ఐక్యంగా ఉన్నారన్నారు. స్థానిక సంస్థల్లో అందరికీ పదవులు సాధ్యం కాదని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ముద్దాడ శంకర్, నక్క కృష్ణమూర్తి, బెండ రామారావు, అంబటి రాంబాబు ఉన్నారు.

పిల్లలను బడిలో చేర్పించాలి



సంచార జాతుల కుటుంబాలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

శ్రీకాకుళం క్రైమ్: చదువుకునే వయసున్న పిల్లలను పనిలో పెట్టకుండా బడికి పంపించాలని జిల్లా మానవ అక్రమ రవాణా విభాగం (ఏహెచ్‌టీయూ) ఎస్‌ఐ కేశవరావు అన్నారు. గొంటివీధి, పెద్ద రెల్లివీధి, రైతుబజారు కూడలి, కిమ్స్ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఐసీపీఎస్, చైల్డ్‌లైన్, బీబీఏ విభాగాలతో కలిసి బాల కార్మికుల గుర్తింపు చేపట్టారు. ఓ చోట పనిలో ఉన్న సంచార జాతుల బాలుడ్ని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు వెంకటరావు, సూర్యారావు, వివిధ విభాగాల అధికారులు సీతారాం, గణపతి, ఎస్.గిరి, గీత, బి.శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

నియామకపత్రం అందజేత

ఎచ్చెర్ల: చిలకపాలెం గ్రామానికి చెందిన పిట్ట జగదీశ్వరి వలంటీర్‌గా ఎంపికయ్యారు. దీంతో ఆమెకు నియామక పత్రాన్ని ఎంపీపీ మొదలవలస చిరంజీవి తన కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు ముద్దాడ శంకర్, జేసీస్ కన్వీనర్ మూగి శ్రీరాములు, నాయుకులు బొడ్డేపల్లి సుధాకర్, డొంక రమణ, చిలక మోహన్, డొంక శ్రీను, గవిరెడ్డి రవికుమార్, లక్ష్మణ ఉన్నారు.

12 మద్యం బాటిళ్లు పట్టివేత

శ్రీకాకుళం క్రైమ్: నగరంలోని ఎస్సీ వీధికి చెందిన దాసరి గణేశ్వరరావు 12 మద్యం బాటిళ్లు అమ్ముతూ పట్టుబడినట్లు ఒకటో పట్టణ ఎస్‌ఐ బలివాడ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా మద్యం అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

రోడ్డుకు మరమ్మతులు



పనులను పరిశీలిస్తున్న నాయకులు

ఎచ్చెర్ల: ఎచ్చెర్ల మండలం అల్లినగరం నుంచి లావేరు మండలం కేశవరాయుని పాలెం వరకూ ఉన్న బీటీ రోడ్డును జిల్లా పరిషత్ నిధులతో మరమ్మతులు చేపడుతున్నారు. ఈ పనులను లావేరు జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు శుక్రవారం పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా విద్యార్థి విభాగం కార్యదర్శి బాలి శ్రీనివాసనాయుడు, నాయకులు పెయ్యిల లక్ష్మణరావు, కొన్ని గోపి, లెంక రామినాయుడు, పంచాయతీరాజ్ సిబ్బంది ఉన్నారు.